www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

యువత క్రీడల పట్ల ఆకర్షితులైతే చెడువ్యసనాలు దూరం




3

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 222 | మంగళవారం | 07- 01 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## ప్రెస్‌మీట్‌లో కంటతడి



తొలిఅడుగు, న్యూఢిల్లీ : బీజేపీ నేత రమేష్ బిధూరి తనపై చేసిన వ్యాఖ్యలపై ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి సోమవా రంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కంటతడి పెట్టారు. రాజకీయాలు ఇంతగా 2

## ఇజ్రాయిల్‌కు 800 కోట్ల డాలర్ల విలువైన ఆయుధాలు



తొలిఅడుగు, వాషింగ్టన్ : గాజా, లెబనాన్, సిరియా, యెమెన్ ఇలా పలుదే శాలపై వరుస దాడులకు పాల్పడుతున్న ఇజ్రాయిల్‌కు 800కోట్ల డాలర్ల విలువ చేసే ఆయుధాలను విక్ర యించాలని అమెరికా భావిస్తోంది. 2

# భారత్‌లో హెచ్‌ఎంపీవీ కలకలం

- బెంగళూరు, చెన్నై, అహ్మదాబాద్ నగరాల్లో ఐదు కేసులు
- వైరస్ బారిన పడ్డ ఐదుగురు శిశువులు
- అందరూ నెలల వయసు చిన్నారులే!
- భయపడొద్దు.. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నాం: కేంద్రం
- ప్రతి ఆస్పత్రిలో 20 పడకలు.. సీఎం ఆదేశం



తొలిఅడుగు, హైదరాబాద్ : కొద్దిరోజులుగా చైనాను కలవరపెడుతున్న 'హ్యూమన్ మెటాన్యూమోవైరస్ (హెచ్ఎంపీవీ)'.. మన దేశంలోకీ అడుగుపెట్టింది. బెంగళూరులో ఇద్దరు చిన్నారులు.. గుజరాత్‌లో ఒక శిశువు, చెన్నైలో మరో ఇద్దరు చిన్నారులు ఈ వైరస్ బారిన పడినట్టు భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) ప్రకటించింది. బెంగళూరులో.. బ్రాంకోన్యుమోనియాతో బాధపడుతున్న మూడు నెలల పాపను ఆస్పత్రిలో చేర్చగా, వైద్య పరీక్షల్లో హెచ్ఎంపీవీ పాజిటివ్ వచ్చింది. అయితే, ఆ పాపకు చికిత్స చేసి, డిశ్చార్జి కూడా చేసినట్టు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. అదే ఆస్పత్రిలో.. అదే సమస్యతో బాధపడుతున్న ఎనిమిది నెల వయసున్న బాబుకు కూడా హెచ్ఎంపీవీ పాజిటివ్ వచ్చింది. ఆ బాబుకు చికిత్స చేస్తున్నామని.. ప్రస్తుతం కోలుకుంటున్నాడని వైద్యులు తెలిపారు. అలాగే.. రాజస్థాన్‌లోని దుంగార్పూర్‌కు చెందిన రెండు నెలల వయసున్న బాబు శ్వాసకోశ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతుండడంతో తల్లిదండ్రులు ఆ శిశువును అహ్మదాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు. డిసెంబరు 26న ఆ బాలుడికి హెచ్ఎంపీవీ పాజిటివ్ వచ్చింది. తొలుత ఆ చిన్నారికి వెంటిలేటర్ చికిత్స అవసరమైందని.. ఇప్పుడతడి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. అయితే ఈ వైరస్ గురించి అంతగా ఆందోళన చెందాల్సిన పని లేదని.. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సమర్థంగా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. సీఎంఆర్‌తోపాటు, 2



## పిల్లలకు విషమిచ్చి దంపతుల ఆత్మహత్య..!

తొలిఅడుగు, కర్ణాటక రాజధాని బెంగళూరు లో ఘోరం జరిగింది. చిన్నారులైన తమ ఇద్దరు పిల్లలకు విషమిచ్చి దంపతులు ఆత్మహత్యకు 2



## ఛత్తీస్‌గఢ్‌లోఎదురుకాల్పులు


తొలిఅడుగు, ఛత్తీస్‌గఢ్ : దండ కారణ్యం మరోమారు నెత్తురోడింది. ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్ ప్రాంత లో జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగు రు మావోయిస్టులు, ఒక జవాన్ 2




# చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

## వర్చువల్‌గా చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ప్రారంభించిన ప్రధాని - సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు

తొలిఅడుగు, హైదరాబాద్ : చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం జాతికి అంకితం చేశారు. సాంకేతికత, అత్యాధునిక సౌకర్యాలతో రూ.413 కోట్లతో చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను నిర్మించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీకి సీఎం శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి హాజరయ్యారు. గత సంవత్సరం డిసెంబరు 28న ఈ టెర్మినల్‌ను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.అయితే మాజీ ప్రధాని మంత్రి మన్మోహన్ సింగ్ మరణంతో కార్యక్రమం వాయిదా పడింది.రైల్వే కొత్త రూపు సంతరి ంచుకుంది.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. దేశవ్యాప్తంగా మెట్రో నెట్‌వర్క్ వెయ్యి కిలో మీటర్లకు పైగా పరిధి విస్తరించిందని తెలిపారు. తెలంగాణ, ఒడిశా, జమ్మూ కశ్మీర్?లో కొత్త కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయని వెల్లడించారు. ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నామని, రైల్వే రంగంలో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. 2




## హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులు




తొలిఅడుగు, హైదరాబాద్ : హైడ్రా ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. బుద్ధ భవన్ హైడ్రా కార్యాలయంలో ఇవాళ (సోమ వారం) ఉదయం 11 నుంచి 2

# వరంగల్‌లో ఎలక్ట్రిక్ బస్సుల పరుగులు

## సంక్రాంతికి ముందే రోడ్డెక్కిన ఎలక్ట్రిక్ బస్సులు..కాలుష్యం, ఖర్చులు తగ్గేలా చర్యలు!




తొలిఅడుగు, వరంగల్ : హనుమకొండ జిల్లా హయగ్రీవ గ్రౌండ్‌లో ఆర్టీసీ 50 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ హాజరయ్యారు. ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాగరాజు, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఇతర ముఖ్యనేతలు పాల్గొన్నారు. వరంగల్‌కి 112 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించింది ప్రభుత్వం.. మొదటి దశగా ఈరోజు 50 ఎలక్ట్రిక్ బస్సులను మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ జెండా ఊపి ప్రారంభించారు. సంక్రాంతి లోపు మరో 25 బస్సులు రోడ్డెక్కనున్నాయి.. 2

## షేక్ హసీనాపై బంగ్లా ఐటీసీ రెండో అరెస్ట్ వారెంట్



తొలిఅడుగు డెస్క్ : బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్(ఐసీటీ) ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనాపై మరోసారి అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినందుకు గానూ ఆమెతో పాటు మరో 12 మందికి ఈ 2

# ఇజ్రాయిల్‌కు 800 కోట్ల డాలర్ల విలువైన ఆయుధాలు

మొదటిపేజీ తరువాయి ఈమేరకు బైడెన్ ప్రభుత్వం అమెరికన్ కాంగ్రెస్‌కు లాంఛనంగా తెలియచేసింది. యుద్ధ విమానాలు, దాడి చేసే హెలికాప్టర్లను ఎదుర్కొనే ఆయుధాలు, శతఘ్నులు, గాల్లో నుండి గాల్లోకి ప్రయోగించే క్షిపణులు, డ్రోన్‌లు సహా ఇందులో పలు రకాల ఆయుధాలు వున్నాయి. ఈ ఆయుధ ఒప్పందానికి ప్రతినిధుల సభ, సెనెట్ కమిటీ నుండి ఆమోద ముద్ర పొందాల్సిన అవసరం వుంది. తన ప్రజలను రక్షించుకునేందుకు దాడులు చేసే హక్కు ఇజ్రాయిల్‌కు వుందంటూ ఇప్పటికే బైడెన్ ప్రభుత్వం ప్రకటించింది. గత 48గంటల్లో గాజాలో 56మంది పాలస్తీనియన్లు మరణించారు. వీరిలో పిల్లలు కూడా వున్నారని ఆస్పత్రి సిబ్బంది తెలిపారు. మరోవైపు కాల్పుల విరమణ చర్చలు తిరిగి ప్రారంభం కానున్నాయి. సెంట్రల్ గాజాలోని నుస్రత్, మఘజి, దేర్ అల్ సాలా, జైవాదా ప్రాంతాల్లో జరిగిన దాడుల్లో డజను మందికి పైగా మహిళలు, పిల్లలు మరణించారని అల్ అక్సా ఆస్పత్రి సిబ్బంది తెలిపారు. తాజా దాడుల గురించి ఇజ్రాయిల్ ఆర్మీ వ్యాఖ్యానించలేదు. హమాస్ సమావేశ



కేంద్రాలుఉ, కమాండ్, కంట్రోల్ కేంద్రాలు సహా పలు లక్ష్యాలపై వరుస దాడులకు దిగినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపింది.

# ప్రెస్‌మీట్‌లో కంటతడి పెట్టిన సీఎం

మొదటిపేజీ తరువాయి

దిగజారిపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. అతిషి ఇంటిపేరుపై బిధూరి చేసిన వ్యాఖ్యలు వివాదం కావడంతో ఆమె మీడియా ముందుకు వచ్చారు. రాజకీయాలు ఎందుకు ఇంతలా దిగజారిపోయాయి? ఆయన (బిధూరి) పదేళ్లుగా కల్కాజీ నియోజకవర్గానికి చేసిన పనులు ఉంటే వాటి గురించి చెప్పుకోవచ్చు. చేసిన పనుల ఆధారంగా ఓట్లు అడగొచ్చు. కానీ మా తండ్రిగారిని అవమానించడం సరికాదు" అని అతిషి ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి తన జీవితమంతా ఒక టీచర్‌గా పనిచేశారని, పేద, మధ్య తరగతికి చెందిన వేలాది మంది పిల్లలకు పాఠాలు చెప్పారని, ఇప్పుడు ఆయన వయస్సు 80 సంవత్సరాలని తెలిపారు. ఆయన నిజంగానే అస్వస్థతతో ఉన్నారని, ఎవరో ఒకరి సాయం లేకుండా నడవలేక పోతున్నారని చెప్పారు. ఎలక్షన్ల కోసమని తన తండ్రిపై ఆయన (బిధూరి) బురద చల్లుతారా? ఒక వృద్ధుడిపై నిందలు వేస్తారా? ఈ దేశ రాజకీయాలు ఇంతలా దిగజారిపోతాయని తాను ఎన్నడూ అనుకోలేదని అతిషి తెలిపారు.

# ఎలక్ట్రిక్ బస్సుల పరుగులు

మొదటిపేజీ తరువాయి అంతరం మిగిలిన బస్సులను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని తెలిపారు. ఇప్పటి వరకు 125 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు.. మహిళలు 4350 కోట్ల రూపాయల విలువైన ప్రయాణం ఉచితంగా చేశారని అన్నారు. ఆక్యుపెన్సీ గతంలో కంటే రెట్టింపు అయింది.. ఆర్టీసీ ఉద్యోగుల వల్లే సాధ్యం అవుతుంది.. వారు నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ కోసం కొట్లాడిన ఆర్టీసీ ఉద్యోగులు.. బస్ కా పెయ్య నై చెలిగ అనే ఉద్యమాన్ని చేపట్టారని అన్నారు. వారికి 2013 బాండ్స్ ఇచ్చాం.. 21 శాతం పీఆర్సీ ఇచ్చాం.. ఆర్టీసీలో కారుణ్య నియామకాలు చేపట్టాం.. 3 వేల ఉద్యోగాలకు నియామకాలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులు రాష్ట్రంలో ప్రారంభించుకున్నామని చెప్పారు. ఆర్టీసీ ప్రజలది.. ఆర్టీసీని కాపాడుకొని ముందుకు తీసుకుపోయి బాధ్యత అందరిపై ఉందన్నారు. భవిష్యత్‌లో ప్రజల కోసం ఆర్టీసీ మరిన్ని చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు.

# షేక్ హసీనాపై బంగ్లా ఐటీసీ రెండో అరెస్ట్ వారెంట్

మొదటిపేజీ తరువాయి వారెంట్ జారీ చేసింది. హసీనా రక్షణ సలహాదారు మేజర్ జనరల్ (రిటైర్డ్) తారిక్ అహ్మద్ సిద్దిఖీ, మాజీ ఐజీ బెనజీర్ అహ్మద్, మాజీ నేషనల్ టెలికమ్యూనికేషన్ మానిటరింగ్ సెంటర్ డీజీ జియావుల్ అహ్సాన్ వంటి వారు కూడా ఈ జాబితాలో ఉన్నారు. వీరందరినీ ఫిబ్రవరి 12వ తేదీలోపు కోర్టు ఎదుట ప్రవేశపెట్టాలని ఆదేశించింది. కాగా, హసీనా దేశం విడిచి భారత్‌కు వెళ్లిపోయిన నాటి నుంచి ఆమెపై జారీ అయిన రెండో వారెంట్ ఇది. తొలి వారెంట్ గతేడాది అక్టోబర్ 17న జారీ అయిన విషయం తెలిసిందే. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినందుకు ఆమెతో పాటు మరో 45 మందిపై ట్రిబ్యునల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. వారెంట్లు జారీ అయిన వారిలో హసీనా పార్టీ అవామీ లీగ్ అగ్ర నేతలు ఉన్నారు. వీరందరినీ నవంబర్ 18లోగా తమ ముందు హాజరు పరచాలని ట్రిబ్యునల్ ఆదేశించింది. అయితే, ఆ ఆదేశాలు వారెంట్లు జారీ అయిన వారిలో హసీనా పార్టీ అవామీ లీగ్ అగ్ర నేతలు ఉన్నారు. వీరందరినీ నవంబర్ 18లోగా తమ ముందు హాజరు పరచాలని ట్రిబ్యునల్ ఆదేశించింది. అయితే, ఆ



ఆదేశాలుఅమలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు ఉధృతం కావడంతో ఆగస్టు 5న హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి భారత్‌కు పారిపోయి వచ్చిన సంగతి తెలిసిందే.


# పిల్లలకు విషమిచ్చి దంపతుల ఆత్మహత్య..!

మొదటిపేజీ తరువాయి పాల్పడ్డారు. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర విషాదం అలుముకుంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రయాగరాజ్ కు చెందిన అనూప్ కుమార్ (38) ఉద్యోగరీత్యా భార్యపిల్లలతో కలిసి కర్ణాటక రాజధాని బెంగళూరులో ఉంటున్నాడు. అనూప్ భార్య రాఖీ (35) గృహిణి. వీరికి అనుప్రియ (5), ప్రియాన్ష్ (2) అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. అనూప్ ఓ ప్రైవేటు కంపెనీలో సాఫ్ట్‌వేర్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్నాడు. సంతోషంగా జీవనం సాగిస్తున్న వీరి కుటుంబంలో ఒక్కసారిగా విషాదం అలుముకుంది. సోమవారం ఉదయం పనిమనిషి వచ్చి తలుపుతట్టగా ఎంతకూ తీయలేదు. దాంతో ఆమె ఇరుగుపొరుగుకు సమాచారం ఇచ్చింది. వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు.. తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లారు. లోపల అనూప్, అతని భార్య రాఖీతోపాటు పిల్లలు విగతజీవులుగా పడివున్నారు. పిల్లలిద్దరి మృతదేహాలు బెడ్‌పై పడివుండగా.. అనూప్, రాఖీల మృతదేహాలు ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాయి. దాన్నిబట్టి అనూప్ దంపతులు ముందుగా పిల్లలిద్దరికి విషమిచ్చి చంపి, తర్వాత వాళ్లు ఉరేసుకున్నట్లుగా ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఘటనపై పనిమనిషిని ఆరా తీయగా ఆమె పలు విషయాలు వెల్లడించిందని పోలీసులు తెలిపారు. పనిమనిషి తెలిపిన వివరాల ప్రకారం.. అనూప్ ఇంట్లో మొత్తం ముగ్గురు పనివాళ్లు ఉన్నారు. వారిలో ఇద్దరు వంట మనుషులు కాగా, ఒకరు పిల్లల కేర్‌టేకర్‌గా పనిచేస్తున్నారు. వారికి ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున వేతనం ఇస్తున్నారు. ఆర్థికంగా వారికి ఏ లోటూ లేదు. అయితే అనుప్రియ ఆరోగ్యం గురించి అనూప్ దంపతులు ఎప్పుడూ ఆందోళన చెందుతుండేవారు.

ఈ క్రమంలో సోమవారం అనూప్ దంపతులు పుదుచ్చేరి పర్యటనకు ప్లాన్ చేసుకున్నారు. ఆ మేరకు ఆదివారం రాత్రి లగేజీను కూడా సర్దిపెట్టుకున్నారు. సోమవారం ఉదయం వారు బయలుదేరి వెళ్లాల్సి ఉంది. కానీ తీరా పనిమనిషి వచ్చి చూసేసరికి వారు పిల్లలను చంపేసి ఉసురు తీసుకున్నారు. పనిమనిషి వెల్లడించిన వివరాలను బట్టి.. తమ కూతురు అనారోగ్య సమస్య కారణంగానే దంపతులు తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

# చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ప్రారంభించిన ప్రధాని

మొదటిపేజీ తరువాయి ఆధునికీకరణతో పాటు ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగు పరుస్తున్నామని, దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నామని తెలిపారు.వందే భారత్ ఎక్స్‌ప్రెస్ వంటి హైస్పీడ్ రైళ్లు పరుగులు పెడుతున్నాయని, వీటిలో స్లీపర్ వంటి సౌకర్యాలను కల్పించనున్నామని గుర్తు చేశారు. నూతన రైల్వే ట్రాక్‌లతో పాటు అండర్ బ్రిడ్జి నిర్మాణాలు వేగవంతం చేస్తున్నామని, చర్లపల్లి టెర్మినల్ ద్వారా సికింద్రాబాద్, కాచిగూడ స్టేషన్లపై ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. దేశ వ్యాప్తంగా హై స్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోందని వెల్లడించారు. దేశంలో 35 శాతం విద్యుదీకరణ పూర్తయిందని, అమృత్ భారత్, వందేభారత్, నమో భారత్ రైళ్లు తెచ్చామని గుర్తు చేశారు. దశాబ్ద కాలంలో రైల్వే కొత్త రూపు సంతరించుకుందని, రైల్వేల ఆధునికీకరణ దేశం ముఖచిత్రాన్నే మారుస్తోందని ఆయన అన్నారు.



# హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులు

మొదటిపేజీ తరువాయి సాయంత్రం 6 గంటల వరకూ అధికారులు ఫిర్యాదులు స్వీకరించారు. అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై ఇవాళ ఒక్కరోజే ఏకంగా 83 ఫిర్యాదులు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు అందాయి. వివిధ జిల్లాల నుంచి పెద్దఎత్తున ఫిర్యాదులు రావడంతో వాటిని స్వీకరించేందుకు అధికారులు నిరాకరించారు. తమ పరిధిలోకి ఆ ప్రాంతాలు రావంటూ వారిని పంపించేశారు. స్వీకరించిన 83 ఫిర్యాదులపై మూడు వారాల్లో చర్యలు తీసుకుంటామని కమిషనర్ రంగనాథ్ హామీ ఇచ్చారు. హైదరాబాద్ నగరంలో చెరువులు, పార్కుల ఆక్రమించి భవనాలు నిర్మించారంటూ ఎక్కువ శాతం ఫిర్యాదులు అందాయి. మరోవైపు సంక్రాంతి నుంచి హైదరాబాద్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే హైడ్రా పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సంక్రాంతికి పోలీస్ స్టేషన్లు ప్రారంభం అయితే ఇకపై అక్కడ్నుంచే కార్యకలాపాలు నిర్వహించనున్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లోఎదురుకాల్పులు

మొదటిపేజీ తరువాయి మృతి చెందారు. చనిపోయిన మావోయిస్టుల వద్ద నుంచి ఏకె-47 వంటి ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. మావోయిస్టులున్నారన్న సమాచారంతో నారాయణ్‌పూర్, దంతెవాడ, జగదల్‌పూర్, కొండగావ్ నుంచి డిఆర్‌జి బృందాలు, ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ టీమ్‌లు జాయింట్ ఆపరేషన్‌ను చేపట్టాయని బస్తర్ రేంజ్ ఐజి పి. సుందర్‌రాజ్ తెలిపారు. శనివారం సాయంత్రం చోటుచేసుకున్న ఎదురుకాల్పులు కొన్ని గంటల పాటు కొనసాగాయని తెలిపారు. కాల్పులు జరిగిన పరిసర ప్రాంతాల్లో మావోయిస్టుల కోసం ముమ్మరంగా సెర్చ్ ఆపరేషన్‌ను భద్రతా బలగాలు కొనసాగిస్తున్నాయని చెప్పారు.. చనిపోయిన నలుగురు మావోయిస్టులు పీపుల్స్ లిబరేషన్ గొరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఎ) యూనిఫాం ధరించినట్లు సుందర్‌రాజ్ వెల్లడించారు. మృతదేహాలను, అక్కడున్న ఆయుధాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయని ఆయన పేర్కొన్నారు. ఎదురుకాల్పుల్లో డిఆర్‌జి కానిస్టేబుల్ సన్నూ కరం ప్రాణాలు కోల్పోయారన్నారు. ఈ ఎన్‌కౌంటర్ ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది మొదటిది కావటం గమనార్హం. అబూజ్‌మడ్ ప్రాంతాన్ని మావోయిస్టులకు కంచుకోటగా చెబుతారు. బస్తర్ ప్రాంతంలోని నారాయణ్‌పూర్‌లో ఈ ప్రాంతమున్న సంగతి తెలిసిందే.

# భారత్‌లో హెచ్‌ఎంపీవీ కలకలం

మొదటిపేజీ తరువాయి ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ నెట్‌వర్క్ వద్ద ఉన్న తాజా సమాచారం ప్రకారం.. దేశంలో ఫ్లూ తరహా కేసులు, తీవ్రమైన శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల సంఖ్య అసాధారణ స్థాయిలో ఏమీ పెరగలేదని స్పష్టం చేసింది. అయినా, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని.. సంవత్సరం పొడుగునా హెచ్‌ఎంపీవీ వ్యాప్తి తీరును ఐసీఎంఆర్, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ పరిశీలిస్తూనే ఉంటాయని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా పేర్కొన్నారు. కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర ప్రభుత్వాలు కూడా.. భయపడాల్సిన పని లేదని ప్రజలకు భరోసా ఇచ్చాయి. బెంగళూరులో గుర్తించినవి ఇప్పటికే దేశంలో ఉన్న పాత వైరస్ రకాలేనని.. అవి ప్రాణాంతకం కాదని, కాబట్టి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కర్ణాటక ఆరోగ్య మంత్రి దినేశ్ గుండూరావ్ ప్రకటించారు. బెంగళూరులో రెండు కేసులు నమోదైన నేపథ్యంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులతో ఆయన భేటీ అయి పరిస్థితిని సమీక్షించారు. ఆ శిశువులిద్దరి ఆరోగ్యం సాధారణంగానే ఉందని తెలిపారు.

# యువత క్రీడల పట్ల ఆకర్షితులైతే చెడువ్యసనాలు దూరం

**– రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**




తొలి అడుగు, పాల్వంచ, జనవరి 6: యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలనీ, తద్వారా చెడువ్యసనాలకు దూరం కావాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పాత పాల్వంచలో సాయినగర్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ...నేటి యువత చెడు వ్యసనాలకు లోనై తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని వారు క్రీడల పట్ల ఆకర్షితులైతే చెడు వ్యసనాలు దూరం అవుతాయని అన్నారు. క్రీడలు యువతకు ఎంతో స్ఫూర్తినిస్తాయని, ఆరోగ్యవంతమైన క్రీడలు నేటి యువతకు ఎంతో అవసరం అని కొత్వాల అన్నారు.

– కొత్వాలను సన్మానించిన టోర్నీ నిర్వాహకులు

క్రికెట్ పోటీలు ప్రారంభించడానికి పాత పాల్వంచ సాయినగర్ వచ్చిన కొత్వాలకు మహిళలు, క్రీడాకారులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. టోర్నీ నిర్వాహకులు కొత్వాల ను శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయినగర్ యూత్, టోర్నీ నిర్వాహకులు గంగపురి శశి, కాకాటి సంపత్, కంచర్ల ప్రవీణ్, కంచర్ల అనిల్, గంగపురి సతీష్, చర్ల నాగరాజు, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతివర్ధన్, జగన్నాధం అజిత్, కందగట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆద్వర్యంలో వినతి



తొలి అడుగు, చిన్నకోదూరు, జనవరి 6 : చిన్నకోదూరు మండల కేంద్రంలో మండల రెవెన్యూ అధికారి కి బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో రైతుల పక్షాన వినతిపత్రం అందించడం జరిగిందని బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... గత శాసనసభ ఎన్నికల సందర్భగా రైతులకు అనేక హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చింది. ఆ సందర్భంలో గత ప్రభుత్వం ఇస్తున్న రైతుబంధు 10,000 రూపాయిలు నుంచి ఎకరాకు 15,000 చొప్పున ఇస్తామని రైతులు పండించిన అన్ని పంటలకు క్వింటాలుకు 500 రూపాయలు అదనంగా బోనస్ ఇస్తామని , రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇలాంటి ఎన్నో హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి రాగానే ఇవాల్సిన హామీలు రైతుబంధును కూడా ఇవ్వకుండా రైతులను మోసం చేస్తుందన్నారు. రైతు భరోసా పేరిట 15000 రూపాయలు ఎకరాకు ఇస్తామని గొప్పగా చెప్పుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను నయవంచనకు గురిచేశాడన్నారు. జనవరి 26 నుంచి అమలు చేస్తామని రైతు భరోసా పథకాన్ని 12000 రూపాయలుగా చెప్పడం ప్రజలను మోసం చేయడమే అవుతుందన్నారు. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మాట ప్రకారం ఎకరాకు 15000 రూపాయల చొప్పున ఇవ్వాలని అదేవిధంగా అన్ని పంటలకు క్వింటాల్ కు 500 రూపాయల చొప్పున బోనస్ ఇవ్వాలని, రెండు లక్షల రుణమాఫీని రైతులందరికీ వర్తింపజేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మూడు పంటలకు రైతు భరోసాను ఇవ్వాలన్నారు. రైతు బీమా ప్రకటించాలని పంటలన్నింటికీ క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించాలన్నారు. వ్యవసాయ ఆమోదయోగ్యం కాని భూములకు వ్యవసాయ స్థిరీకరణ జరిగే విధంగా ప్రోత్సహించాలంటే రైతు భరోసా అమలు చేయాలన్నారు. ప్రస్తుతం వరి నాట్లు ప్రారంభమైనందున రంగనాయక సాగర్ నుంచి వెంటనే నీటిని విడుదల చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. హామీలన్నీ అమలు చేయాలని రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ చిన్నకోదూరు పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, సదానందం, కనకరాజు, బిఆర్ఎస్ నాయకులు పాపయ్య, ఉమేష్ చంద్ర, గుజ్జ రాజు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

-ఉపాధ్యాయులకు సన్మానం
-చాలా సంవత్సరాల తర్వాత ఒకే చోట కలిసిన విద్యార్థుల హర్షం





తొలిఅడుగు, హత్నూర, జనవరి 6 : మండల పరిధిలోని దౌల్తాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం హత్నూర మండలం మల్కాపూర్ శివారులో వి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ అవరణలో జరిగింది. 2008 -2009 సంవత్సరం విద్యార్థి ని, విద్యార్థులు సమావేశమై వారికి చదువులు భోధించిన ఉపాధ్యాయులకు శాలువా లతో సన్మానం చేసి మెమోంటోలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో ఉపాధ్యాయులు వెంకట కృష్ణయ్య, రఘునాథ్ రెడ్డి, దయానంద రెడ్డి అనంత కృష్ణారెడ్డి, రమేష్ అంజయ్య, లీలావతి, అనసూయ విద్యార్థులు పాత జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. చాలా సంవత్సరాల తరువాత ఒకే దగ్గర కలుసుకోవడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారు ఆనందం వ్యక్తం చేశారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి



తొలిఅడుగు, జనగామ, జనవరి 06 : అర్హులందరికీ ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు, గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని రేషన్ కార్డ్స్ అన్ని రకాల పెన్షన్స్ ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఎండి అబ్బాస్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డిలు మాట్లాడుతూ.. జనగామ జిల్లాలో ఇండ్లు మరియు ఇంటి స్థలాలు లేనివారు జిల్లాలో సుమారు 30 వేల వరకు ఉన్నారన్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇల్లు గాని ఇళ్ల స్థలాలు గాని ఇవ్వకపోవడంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు కరోనాతో ఉపాధి కోల్పోయి నిత్యవసర ధరలు పెరిగి కుటుంబాలను పోషించలేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఇల్లు నిర్మాణం చేసుకోవడానికి అవకాశం లేకుండా పోయిందన్నారు జిల్లాలో పూరి గుడిసెలు కిరాయి ఇళ్లల్లో ఉంటున్న వారికి అనేక ఇబ్బందులు వస్తున్నాయన్నారు అదే సందర్భంగా జిల్లాలో పటేల్ గూడెం గ్రామంలో గుడిసెలు వేసుకున్న వారికి గోపాల్ నగర్ 174 సర్వే నెంబర్లు గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలి ఇవ్వాలని డిమాండ్ చేశారు దీంతోపాటు మంచి చెప్పుల కళ్లెం గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్ లో నివాసం ఉంటున్న వారికి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు దీంతోపాటు నరిపేట మండలం వెల్దండ గ్రామంలో డబుల్ బెడ్ రూములు పేదలకు ఇవ్వాలని గౌరవ హైకోర్టు ఇచ్చిన ఆర్డర్ అమలు చేయాలని రాజవరం గ్రామంలో ప్రభుత్వ భూములు గుడిసెలులేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని అలాగే ఇంటి నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 15 లక్షల రూపాయలు ఇవ్వాలని అర్హులందరికీ రేషన్ కార్డ్స్ అన్ని రకాల పెన్షన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు సాంబరాజు యాదగిరి ఈ.అహల్య సింగారపు రమేష్ బొట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ బెల్లంకొండ వెంకటేష్ పుత్కనూరి ఉపేందర్ మునిగల రమేష్ ఎండి షబానా బోడ నరేందర్ చిట్యాల సోమన్న మండల కార్యదర్శులు గుండె బోయిన రాజు బొడ్డు కరుణాకర్ ఇంటి వెంకటరెడ్డి గంగాపురం మహేందర్నాయకులు తూడి దేవదానం కళ్యాణం లింగం గోసంగి శంకరయ్య మినాలాపురం ఎల్లయ్య తాండ్ర ఆనందం సుధాకర్ ఎండి గౌసియా బండ సౌందర్య పి కనకచారి అజ్మీర సురేష్ నాయక్ శ్రీ ధర్మ బిక్షం వెంకటేష్ మహేందర్ బెజ్జరబోయిన మల్లేష్ నిర్మల సింహ స్వామి బుచ్చమ్మ ఈదమ్మ తదితరులు పాల్గొన్నారు అనంతరం జనగామ కలెక్టర్ కార్యాలయం ఏవో మల్సూర్ ధర్నా దగ్గరికి రాగా వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని జనవరి 20 న నిరసనలకు పిలుపు.

తొలిఅడుగు, జనగాం, జనవరి 06 : ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఈ ఈనెల 20 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు, నిరసనలు చేయాలని సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పిలుపునివ్వడం జరిగింది

ఈ సందర్భంగా యం.వి.రమణ మాట్లాడుతూ వృత్తిలో ప్రమాదాలు నివారించడానికి ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య రక్షణ కవచం పదివేల మందికి ఇచ్చారని మిగతా వృత్తి చేసే వారందరికీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాదం జరిగిన వారికి ఎక్స్‌గ్రేషియా నెల రోజుల లోపు ఇస్తామని చెప్పి సంవత్సరమైనప్పటికీ ఇవ్వలేదని వీటిని వెంటనే ఇవ్వాలన్నారు.

నెక్లెస్ రోడ్ లోని నీరా కేఫ్ ను టాడి కార్పొరేషన్ కు అప్పగించాలని, నందనంలోని నీరా ప్రాజెక్టు పనులు వెంటనే పూర్తి చేసి ప్రారంభించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఏజెన్సీ ఏరియాలోని సొసైటీలను పునరుద్ధరించి వారికి కూడా సంక్షేమ పథకాలు వర్తింపచేయాలన్నారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించి 22 డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి టాడి కార్పొరేషన్ నుండి ఇచ్చే ఆర్థిక సహాయం నిలిపివేశారని వాటిని కొనసాగించాలని అన్నారు. వృత్తి పెన్షన్ 4 వేలకు, ఎక్స్‌గ్రేషియా 10 వేలకు పెంచుతామని,ద్విచక్ర వాహనాలు ఇస్తామన్న ఎన్నికల హామీని అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో ఈనెల 20 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేస్తామని అన్నారు.

రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు జనగామ జిల్లాగా ప్రకటిస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటి అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేసి జీవో విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. తక్షణం జనగామను సర్దార్ సర్వాయి పాపన్న జనగామ జిల్లాగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదిశగా ప్రభుత్వంపై ఒత్తిడి చేయడం కోసం రాష్ట్రవ్యాప్తంగా గౌడ్,కల్లుగీత కార్మికులు రాజకీయాలకతీతంగా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు, వి.వెంకట నర్సయ్య, పి అచ్చాలు , బాల్నే వెంకట మల్లయ్య, గౌని వెంకన్న, రాష్ట్ర కార్యదర్శులు చౌగాని సీతారాములు, ఎస్ రమేష్ గౌడ్, బూడిద గోపి, బండ కింది అరుణ్, మడ్డి అంజిబాబు,

వివిధ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అబ్బ గాని బిక్షం, యమ గాని ఎంకన్న, కొండా వెంకన్న, కుర్ర ఉప్పలయ్య, బోడపట్ల సుదర్శన్, కప్పల లింగ %శీ% , రాగిరు కృష్ణయ్య,తాళ్లపల్లి నర్సయ్య ,గౌని సాంబయ్య , నడిమింటి ఆశన్న గౌడ్, గడ్డమీద జంగన్న గౌడ్, బుర్ర శ్రీనివాస్, బోయపల్లి సుధాకర్, ఎం యాదయ్య, లచ్చ గౌడ్, తాళ్లపల్లి తిరుపతి గౌడ్, సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు భీమగోని చంద్రయ్య, గాజుల ఆంజనేయులు, రాచకొండ వెంకట్ గౌడ్, గుణగంటి కృష్ణ, సట్ల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.యం.వి.రమణ రాష్ట్ర బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూడిద గోపి, తదితరులు ఉన్నారు.










# అశ్లీల నృత్యాలు కేసులో 13మంది అరెస్ట్



తొలి అడుగు: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. మండపేట అశ్లీల నృత్య ప్రదర్శన కేసులో పదమూడు మందిని అరెస్టు చేసినట్లు మండపేట ఇన్చార్జి టౌన్ సీఐ పి. దొర రాజు తెలిపారు. మండపేట టౌన్ పోలీస్ స్టేషన్ లో టౌన్ ఎస్.ఐ హరికోటి శాస్త్రి తో కలిసి శుక్రవారం రాత్రి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గత నెల 31న రాత్రి 11 గంటల సమయంలో గొల్లపుంత రోడ్డు లోని ఆర్.ఆర్ ఓం సిటీ లేఔట్ లో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఈ అశ్లీల నృత్య ప్రదర్శన నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఈ నెల 2న తమకు అందిన విశ్వసనీయ సమాచారం, వీడియో లు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు సాగించినట్లు చెప్పారు. ఈ కేసులో ఇప్పటివరకు వేల్పుల ముత్తు, దొమ్మేటి శంకర్రావు, తోట వీర వెంకట సత్యనారాయణ, కొప్పిశెట్టి కిరణ్ కుమార్, నాగల దుర్గారావు, కొత్తపల్లి కళ్యాణ్ కుమార్, పెనుమర్తి విజయ సత్య ఆనంద చౌదరి, మెర్ల వేంకటేశ్వరరావు, చెల్లి మురళీ బాబు, యర్రంశెట్టి సర్వేశ్ లను అరెస్టు చేయడం జరిగిందన్నారు. అలాగే మరో ముగ్గురు హిజ్రాలను సైతం అరెస్టు చేసినట్లు చెప్పారు. వీరందరినీ ఇప్పుడు కోర్టు కు తరలిస్తామన్నారు. ఇంకా ఈ కేసులో కొమ్ము రాంబాబు, పాలచర్ల శ్రీ హరి లను అరెస్టు చేయాల్సి వుందన్నారు. అదే విధంగా దర్యాప్తులో భాగంగా మరికొంతమందినీ గుర్తించే అవకాశం వుందన్నారు. సభ్య సమాజం తలదించుకునే ఇటువంటి సంఘటనలను పోలీసు శాఖ ఎంత మాత్రం సహించదన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకూడదనే సుమోటో గా కేసును స్వీకరించి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. ఇటువంటి ఘటనలకు ఎవరు పాల్పడినా చర్యలు కఠినంగా వుంటాయని సీఐ దొర రాజు హెచ్చరించారు.

# 8న ప్రధాన మంత్రి మోడీ విశాఖ పర్యటనను అడ్డుకోండి - సిఐటియు




తొలి అడుగు పరవాడ జనవరి 6 : మోడీ ఈ నెల 8న విశాఖ పర్యటన కార్మిక వర్గం అడ్డుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం పరవాడలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ మోడీ ఈ నెల 8న విశాఖ పర్యటన సందర్భంగా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడం లేదని స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. నక్కపల్లి బల్క్ డ్రగ్ పరిశ్రమలను స్థాపించవద్దని ఇప్పటికే జిల్లాలో తీవ్రమైన కాలుష్యంలో ప్రజలు అల్లాడుతున్నారని దీనివలన పరిశ్రమలో ఉన్న చుట్టూ ఉన్న ప్రాంతాల్లో ప్రజల మంచినీరికి మంచి గాలికి మంచి నెలకి మొఖమోస్తున్నారని ఇది సరిపోదా అని కాలుష్య కారకమైన పరిశ్రమలను స్థాపించడం దుర్మార్గమన్నారు. దేవరపల్లి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ స్థాపించి గిరిజనులను నష్టపరచొద్దని అన్నారు. అచ్చుతాపురంలో ఎన్టిపిసి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్ స్థాపనలో నష్టపోతున్న నిర్వాసితులకు మత్స్యకారులకు ఉపాధి కల్పించాలనిడిమాండ్ చేశారు.కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ వెనక్కి తీసుకోవాలని, కార్మిక చట్టాల అమలు చేయాలని డిమాండ్ చేశారు. పరిశ్రమ యాజమాన్యాలకు కొమ్ముకాస్తున్న మోడీ చర్యలను సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ముఠా ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.వి. రవి, పి అప్పలరాజు, జి. శ్రీనివాసరావు, బి.రమేష్, ఎం.శ్రీనివాసరావు, వి దేవా, టి.పైడినాయుడు, టి. నాయుడు, కే.శవ, ఆర్. సర్వేశ్వరరావు, బొండా చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కులాల జాబితాలో పేర్లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్న దళిత చైతన్య వేదిక నాయకులు



తొలి అడుగు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. రాజోలు, జనవరి 6 : గ్రామ సచివాలయాల్లో పెట్టిన షెడ్యూల్డ్ కులాల జాబితాలోని పేర్లను దళిత చైతన్య వేదిక నాయకులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ మేరకు సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు మండలంలోని పొన్నమండ, కడలి గ్రామ సచివాలయంలో పెట్టిన షెడ్యూల్డ్ కులాల జాబితాను పరిశీలించిన దళిత చైతన్య వేదిక నాయకులు విఆర్వోల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణ మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల జాబితాలో లోపాలను గుర్తిస్తే ఆ లోపాలను సదరు వ్యక్తికి తెలియచేసి లోపాలను సవరించాలని విర్వోలతో మాట్లాడారు. షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన ప్రజలందరూ గ్రామ సచివాలయాల్లో వారి పేర్ల జాబితా సక్రమంగా వుందో లేదో మంగళవారం లోపులో పరిశీలించుకుని లోపాలు ఉంటే విఆర్వో ల ద్వారా లోపాలను సవరించుకోవాలని ఈ సందర్భంగా బత్తుల మురళీకృష్ణ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కడలి గ్రామ సర్పంచ్ చొప్పల గుణనాద్, దళిత చైతన్య వేదిక నాయకులు చిలకపాటి శ్రీధర్, చింత మధుకుమార్, మోకా సూరిబాబు గ్రామ విర్వోలు పాల్గొన్నారు.

# టౌన్ సిఐ గా డి.సురేష్ బాధ్యతలు



తొలి అడుగు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా.6/2025 మండపేట టౌన్ సిఐ గా డి.సురేష్ సోమవారం భాద్యతలు చేపట్టారు. ఎన్నికల ల్లో ఇక్కడ సి ఐ గా అఖిల్ జమ విధులు నిర్వహించారు. ఎన్నికల అనంతరం ఆయన వీ అర్ లో వెళ్ళారు. అప్పటి నుండి ఇక్కడ సీఐ నియమించలేదు. రూరల్ సీఐ పీ దొరరాజు ఇన్ ఛార్జ్ భాద్యతలు నిర్వహించారు. ఇపుడు సిఐ సురేష్ ఛార్జ్ తీసుకున్నారు. ఈయన గతంలో విజయవాడలో విధులు నిర్వహించారు. ఎన్నికల సమయంలో సామర్లకోట లో పనిచేశారు. శాంతి భద్రతల పరిరక్షణ కు కృషి చేస్తానని ఆయన చెప్పారు.ట్రాఫిక్ పై దృష్టి పెడతామని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

# సంపాదకీయం

పక్షుల రక్షణతో ప్రకృతి సంరక్షణ

పక్షులు మానవునికి జీవన గమనం నేర్పుతాయి. వాటిని కాపాడటం మన కర్తవ్యం' అని భారత దేశ పక్షి శాస్త్ర పితామహుడు సలీం అలీ అన్నమాటలు జనవరి 5, జాతీయ పక్షుల దినోత్సవం సందర్భంగా నెమరు వేసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. పక్షులు ప్రకృతికి అందాన్ని, పక్షుల గానం మనస్సుకు ఆహ్లాదాన్ని ఇస్తాయి. పక్షుల జీవన విధానం మానవునికి సహనాన్ని, శ్రమను, స్వేచ్ఛను నేర్పుతాయి. వీటి కదలికలు, జీవన శైలులు పర్యావరణ పరిస్థితులపై మానవునికి స్పష్టమైన సంకేతాలను ఇస్తాయి. పక్షులు వ్యవసాయంలో ముఖ్యమైన పాత్ర వహిస్తాయి. పంటలకు హానిచేసే పురుగులను తిని పంటలను రక్షిస్తాయి. పక్షులు పుష్పించే పూలనుండి మకరందాన్ని పీల్చేక్రమంలో పరాగసంపర్కానికి సహకరిస్తాయి. ఈ ప్రక్రియ పంటల ఉత్పాదకతను పెంచుతుంది. అందుకని పక్షులను వ్యవసాయానికి సహజ మిత్రులు అని అంటాము. చనిపోయిన చిన్న జీవుల అవశేషాలను తినడం ద్వారా పక్షులు (గద్దలు, రాబందులు) వ్యాపించే రోగాలను తగ్గిస్తాయి. ఇవి పర్యావరణానికి అందాన్ని జోడించి పర్యాటకులను ఆకర్షించి ఆర్థికాభివృద్ధికి దోహదపడుతాయి. ఇంతగా మనిషికి, ప్రకృతి, వ్యవసాయానికి విడదీయరాని అనుబంధం ఉన్న పక్షులు నేడు అడవులు అంతరించిపోవుట వలన, కమ్యూనికేషన్ రంగాలలో సాంకేతికత విప్లవాత్మకంగా అభివృద్ధి చెందడం వలన అంతరించిపోవుటకు సమీప దూరంలోఉన్నాయి. నేడు ప్రపంచ వ్యాప్తంగా అడవుల విస్తీర్ణం ఊహకు కూడా అందని వేగంతో రోజురోజుకి తగ్గిపోతుంది. దీనికి గల ప్రధాన కారణం జనాభా విస్ఫోటనం, గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యత. వీటి కారణంగా అడవులను నరికి నివాస స్థలాలను ఏర్పరుచుకుంటున్నారు. ఆహార కొరతను అధిగమించుటకు అడవులను నరికి సాగుభూమిని వృద్ధి చేసుకుంటున్నారు. నిరక్షరాస్యత కారణంగా దీని ఫలితాలను అంచనా వేయలేకపోతున్నారు. పక్షులు వాటి నివాస స్థలాలైన వృక్షాలపై అవాసాలను కోల్పోయి అంతరించిపోవుటకు దగ్గర వుతున్నాయి. ఉదాహరణకు బట్టమేక పక్షి, మన జాతీయ పక్షి నెమలి.

కమ్యూనికేషన్ రంగాలలో సాంకేతిక విప్లవం ఎంతో సంతోషకరమైన విషయం అయినప్పటికీ పక్షుల మనుగడకు నష్టం వాటిల్లుతుందనే సమాచార వ్యాప్తి పక్షి, ప్రకృతి ప్రేమికులను కలవరపెడుతోంది. చరవాణి(మొబైల్)ల సమాచార ప్రసారం కోసం రేడియోత రంగాలను విడుదల చేస్తాయి. ఈ రేడియో తరంగాలు చరవాణి (మొబైల్) ప్రసార స్తంభాల (సెల్టవర్స్) ద్వారా వ్యాప్తి చెందుతాయి. ఈ రేడియో తరంగాలు చిన్నజీవులైన పక్షులపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతాయి. చారవాణి ప్రసార స్థంభాల ద్వారా వ్యాప్తి చెందే వికిరణాల కారణంగా పక్షులు వాటి దారులను గుర్తించడంలో సమస్యలను ఎదుర్కొంటున్నాయి. వీటి కారణంగా పక్షులు ఆవాస స్థలాలు మారిపోతున్నాయి. పెరిగిన ఉష్ణోగ్రతలు, ఆహార లభ్యతలో తగ్గుదల వలన పక్షులు తమ సంతతిని పెంచటంలో ఇబ్బందులు పడుతున్నాయి. చరవాణి స్థంభాలు విడుదల చేసే రేడియా తరంగాల ప్రభావం వలన పక్షుల జ్ఞానేంద్రియాలు (సెన్స్ఆర్గాన్స్) దెబ్బతిని ఆహారాన్ని గుర్తించడంలో సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఈ మధ్యకాలంలో జరిగిన అన్ని శాస్త్రీయ పరిశోధనలు చరవాణి ప్రసార స్థంభాల చుట్టూప్రక్కల ఉన్న పక్షుల జనాభా తగ్గుముఖం పట్టిందని ఉద్ఘాటిస్తున్నాయి.

పక్షుల రక్షణ కోసం చట్టాలు

భారత దేశంలో పక్షులను రక్షించడానికి, వాటి నివాస స్థలాలను కాపాడటానికి వివిధ చట్టాలు అమలులో ఉన్నాయి. 1. వన్యప్రాణి పరిరక్షణ చట్టం -1972 ప్రకారం ఏ వ్యక్తి అయినా పక్షులను హరించడం, గూడులను ధ్వంసం చేయడం, పక్షులు పెట్టిన గుడ్లను తీయడం నేరంగా పరిగణించబడుతుంది. 2. పర్యావరణ పరిరక్షణ చట్టం - 1986 ప్రకారం పక్షులను ఆహారం, నివాసం అందించే చెట్లను నరకడం లేదా వాటి నివాస స్థలాలను ధ్వంసం చేయడం నేరంగా భావించబడుతుంది. అంతర్జాతీయ చట్టాలు, ఒప్పందాలు

1. జ×ుజూ(జశీఅజవత్‌ఱశీఅ శీఅ ×త్‌వతీఅయ్‌ఱశీఅఝశ్రీ ుతీఝసవ అఅ జుఅఝఅస్త్రవతీవస ంజూవషఱవం) ఒప్పందం, అరుదైన పక్షుల అక్రమ వాణిజ్యాన్ని నియంత్రిస్తుంది. 2.ఝఎఝతీ జశీఅజవత్‌ఱశీఅ తేమభూములను కాపాడటం ద్వారా వలస పక్షుల అవాసాన్నికల్పిస్తుంది.

పక్షుల సంరక్షణ అనేది పర్యావరణ సంరక్షణకు కీలకం. పక్షులను రక్షించడం ప్రతి మనిషి బాధ్యత. పక్షులు కనుమరుగు అవుతున్న పరిస్థితులలో వాటి జీవన ప్రదేశాలను కాపాడటం, ఆహార భద్రత కల్పించడం, పచ్చదనం పెంచడం, కృత్రిమ రసాయనాల వాడకాన్ని తగ్గించడం, పక్షుల సంరక్షణ గురించి ప్రజలలో అవగాహన పెంచడం, విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, పక్షుల రక్షణ చట్టాలను గౌరవించడం, పర్యవేక్షించడం, చరవాణి ప్రసార స్తంభాల స్థానం, రేడియో తరంగాల పరిమితిని నియంత్రించడం ద్వారా పక్షుల జనాభా సంఖ్యను వృద్ధి చేయవచ్చు. జాతీయపక్షులదినోత్సవం, పక్షుల ప్రాముఖ్యతను గుర్తుచేసుకునే ఒక మంచి సందర్భం. పక్షులను రక్షించడం కేవలం ప్రకృతికి మేలు చేయడం మాత్రమే కాదు, మన భవిష్యత్తుతరాలకు ప్రకృతి సంపదను అందించడం. ప్రతి వ్యక్తి పక్షుల రక్షణలో తమ పాత్ర గుర్తించి, వాటి జీవనాన్ని కాపాడే చర్యలు తీసుకోవాలి. పక్షుల సంరక్షణయే భవిష్యత్తుకు భరోసా.' పక్షులను కాపాడటం అంటే ప్రకృతిని కాపాడటం. ప్రకృతి లేని జీవితం అసంభవం' అని ఎల్డోలియో ఫోల్డ్ అన్న మాటలు మనం ఎప్పుడూ గమనంలో ఉంచుకుని పక్షుల సంరక్షణకు పాటు పడాలి.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను అరెస్ట్ చేయాలి: వైసీపీ అధికార ప్రతినిధి.



తొలి అడుగు : ఇటీవల జరిగిన గేమ్ చేంజర్ ప్రివెంట్ రిలీజ్ కు సంబంధించి ఇద్దరు యువకులు మరణించడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కె. వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. 'గేమ్ ఛేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్కు హాజరైన పవన్ బైక్ సైలెన్సర్లు తీసి యువకులు స్టంట్లు చేయాలని చెప్పారన్నారు. అందువల్లే ఆ ఈవెంట్కు వెళ్లొస్తూ ఇద్దరు యువకులు చనిపోయారని, వారి మృతికి కారణమైన ఆయన్ను అరెస్ట్ చేయాలన్నారు. అటు, తెలంగాణ లో సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో మహిళ మృతిచెందిన కేసులో బన్నీ అరెస్టైన విషయం తెలిసిందే.

## పైడిమాంబ కొలని పై గతంలో ఇచ్చిన పిరియధుపై పట్టించు కొని గ్రామ సెక్రటరీ







తొలి అడుగు పరవాడ జనవరి 6 : పరవాడ మండలం పెదముషిడివాడ గ్రామం లో అనుకోని వివాదానికి తెర లేపారు. గ్రామంలో నివసిస్తున్న కొంత మంది వ్యక్తులు పైడిమాంబ కొలని బోర్డు ఏర్పాటు చేసి వివాదాలకు తెర లేపారు. పంచాయతీ తీర్మానం లేకుండా బోర్డు ఏర్పాటు చేయడానికి గ్రామ పెద్దలు,ప్రజల ఆమోదం తీసుకోకుండా కేవలం ఒకరిద్దరు బోర్డు ఏర్పాటు చేసి ప్రజా ఆగ్రహానికి గురవుతున్నారు. గ్రామంలో ఎవరైనా ఒక ప్రాంతానికి పేరు పెట్టుకోవాలంటే తప్పకుండా పంచాయతీ తీర్మానం చేయాలి లేని పక్షంలో పంచాయతీ కార్యదర్శి అనుమతి తీసుకుని బోర్డు ఏర్పాటు చేయాలి కానీ ఇవేమీ చేయకుండా బోర్డు పెట్టడంతో వివాదం మొదలైంది. దీనిపై 09-12-2024 తేదీన పంచాయతీ కార్యదర్శి కి ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. ఈ విషయం పై గ్రామస్తులు పిర్యాదు చేస్తే కొంత మంది వ్యక్తులు గొడవలకు దిగి మాకు నచ్చినట్టు మేము చేస్తాం మీకు దిక్కు ఉన్న చోట పిర్యాదు చేసుకోండి అని,వారిని పంచాయతీ కార్యదర్శి సమక్షంలో బెదిరించారు.అదేమి అని పంచాయతీ కార్యదర్శి ని అడిగిన ఎటువంటి సమాధానం రాలేదు అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బోర్డు పెట్టడానికి గ్రామస్థులకి ఇష్టం లేకున్నా అక్కడ బోర్డు పెట్టడం పై అభ్యంతరం వ్యక్తం చేస్తున్న, పంచాయతీ కార్యదర్శి పట్టించుకోక పోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇదే తీరు కొనసాగిస్తే పంచాయతీ కార్యదర్శి పై అధికారులు పిరియదు చేస్తామని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

## సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 22 వ రోజు మేలుకొలుపు కార్యక్రమం



తొలి అడుగు పరవాడ జనవరి 6 : సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నాడు పరవాడ మండలం వివిధ గ్రామాలలో 22వ రోజు మేలుకొలుపులు కార్యక్రమంలో అధిక సంఖ్యలో పూజారులు , భజన గురువులు, గురుస్వామిలు, దేవాలయ కమిటీ సభ్యులు గ్రామ ధార్మిక జట్టు సభ్యులు మాతృమూర్తులు భక్తులు అందరూ కలిసి భగవంతుడు నామం చెప్పుకుంటూ పల్లకీలు భగవంతుడు విగ్రహాలు గ్రామ పురవీధుల్లో తిరుగుతూ ఆనందానికి భక్తులు పరవశించు భగవంతుడే తమ ఇంటి వద్దకు వచ్చాడని లేచి భగవంతుని దర్శించుకుంటూ ఉంటారని, అలాగే విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హైందవ శంఖారాం సభ కోసం రాష్ట్ర నలుమూలల నుంచి గ్రామ గ్రామాన హిందూ ధర్మ భక్తులు వచ్చి ఐదువ శంఖారావం సభ విజయవంతం చేసినందుకు పేరుపేరునా ధన్యవాదాలు చెప్పడం జరిగింది. దేవాలయం రక్షణ కోసం హిందూ బంధువులు కలిసి కాపాడుకోవడానికి రక్షణ మా బాధ్యత. ప్రభుత్వ కబంధహస్తాల నుంచి దేవాలయాలు విడుదల చేయాలని వివిధ స్వామీజీలు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ గ్రామ ధార్మిక జట్టు సభ్యులు, కమిటీ సభ్యులు, గురువులు, పెద్దలు, మాతృమూర్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# కంటి చూపు షార్ప్ అవ్వాలంటే..



తొలిఅడుగు, ఆరోగ్యం : శరీరంలో అతి ముఖ్యమైన శరీర భాగాల్లో కళ్లు ఎంతో ముఖ్యం. కళ్లు ఆరోగ్యంగా పని చేయాలంటే కొన్ని రకాల ఆహారాలు ఖచ్చితంగా తీసుకోవాలి. ఇవి కళ్లకు చేసే మేలు అంతా ఇంతా కాదు. కంటి చూపు మెరుగు పడాలంటే ఈ ఆహారాలు తినేలా జాగ్రత్త తీసుకోండి.. కళ్లు ఆరోగ్యంగా పని చేస్తేనే ఏ పని అయినా చేయగలం. ప్రపంచాన్ని చూడటానికి కళ్లు చాలా అవసరం. శరీరంలో కళ్లు అనేవి అతి ముఖ్యమైన భాగం. ప్రస్తుత కాలంలో చాలా మంది కంటికి సంబంధించిన సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు.ఈ మధ్య కాలంలో స్క్రీనింగ్ టైమ్ కూడా చాలా పెరిగిపోయింది. స్క్రీనింగ్ వల్ల కంటిపై ఎక్కువగా ప్రభావం పడుతుంది. కాబట్టి స్క్రీనింగ్ టైమ్‌ని వీలైనంత వరకు తగ్గించుకోవాలి. అదే విధంగా మంచి పౌష్టికాహారం తీసుకోవాలి. కంటి చూపు మెరుగు పడాలంటే చిన్నప్పటి నుంచి క్యారెట్స్ తినాలని చెబుతూనే ఉన్నారు. మంచి ఫ్రెష్ ఫ్రూట్స్ తినడం వల్ల కూడా కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. ఆరెంజెస్‌లో ఎక్కువ శాతం విటమిన్ సి ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరచడంలో ఎంతో హెల్ప్ చేస్తుంది. చేపలు కూడా ఎక్కువగా తీసుకోవాలి. ఇందులో ఉండే విటమిన్ ఎ, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కంటి సమస్యలను రాకుండా చేస్తుంది. గుడ్డు కూడా కళ్లను ఆరోగ్యంగా ఉంచేలా చేస్తాయి. అందుకే ప్రతిరోజూ ఒక గుడ్డు తినాలని చెబుతూ ఉంటారు.బీట్ రూట్ తినడం ఆరోగ్యానికే కాకుండా కళ్లకు కూడా చాలా మంచిది. ఇందులో ఉండే బీటా కెరోటిన్, యాంటీ ఆక్సిడెంట్లు కంటి ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఆకు కూరల్లో కూడా విటమిన్ ఎ లభిస్తుంది. కాబట్టి తరచూ ఆకు కూరలు తినడం మంచిది.

# ఉదయాన్నే ఒకే ఒక్క వెల్లుల్లిరెబ్బ తింటే..



తొలిఅడుగు, ఆరోగ్యం : వెల్లుల్లి అనేక ఔషధ గుణాలు కలిగిన పదార్థం. ఈ వెల్లుల్లిని వాసన, రుచి కోసం రోజువారీ ఆహారంలో ఉపయోగిస్తుంటారు. అయితే, ఈ వెల్లుల్లి నుండి పూర్తి పోషకాలను పొందడానికి ఉత్తమ మార్గం పచ్చిగా తినడం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇందుకోసం రోజూ ఖాళీ కడుపుతో ఒకే ఒక్క వెల్లుల్లి రెబ్బ తింటే చాలు అంటున్నారు. వెల్లుల్లిలో కార్బోహైడ్రేట్లు, కాపర్, ఫాస్పరస్, డైటరీ ఫైబర్, ప్రొటీన్, పొటాషియం, ఐరన్, విటమిన్ సి, బి6, మాంగనీస్, కాల్షియం, సెలీనియం, ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. రోజూ ఉదయాన్నే వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల శరీరంలోని రోగ నిరోధక శక్తి మెరుగుపడుతుంది. ఇందులోని అల్లిసిన్ శరీరంలోకి ప్రవేశించే వ్యాధికారక క్రిములతో పోరాడుతుంది. వెల్లుల్లి రక్తపోటు స్థాయిలపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో ఒక వెల్లుల్లి రెబ్బను తినండి. ఇది మంచి ఫలితాలను ఇస్తుంది. రోజూ వెల్లుల్లి రెబ్బను తీసుకుంటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గి గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. వెల్లుల్లి గుండె ఆరోగ్యాన్ని, రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడమే కాకుండా జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా గొప్పగా సహాయపడుతుంది. వెల్లుల్లిలోని శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు శరీరంలో ఇన్ఫ్లమేషన్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. వెల్లుల్లి తినాలనుకునే వారు ఉదయాన్నే ఒక వెల్లుల్లి రెబ్బను బాగా నమిలి, తర్వాత ఒక గ్లాసు వేడినీళ్లు తాగాలి. ఉదయం ఖాళీ కడుపుతో పచ్చి వెల్లుల్లి తిని, నీళ్లు తాగితే హైపర్‌టెన్షన్ లక్షణాలు తగ్గుతాయి. వెల్లుల్లిలోని పోషకాలు శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. వెల్లుల్లిని రోజూ తినడం వల్ల గుండెకు రక్తప్రసరణ బాగా జరుగుతుంది. శరీరం లోపల రక్తం గడ్డకట్టకుండా కాపాడుతుంది. ఇందులోని యాంటీ క్లాటింగ్ గుణాలే దీనికి కారణం. వెల్లుల్లి తింటే.. లివర్, మూత్రాశయం పనితీరు మెరుగుపడుతుంది. వెల్లుల్లిలోని సమ్మేళనాలు కాలేయంలోని విషపదార్థాలను బయటకు పంపుతాయి.

# తంగేడు మొక్కలో దాగివున్న ఔషధగుణాలు.!

తొలిఅడుగు, ఆరోగ్యం : : తంగేడు అనేది ఆయుర్వేదంలో మంచి ఔషధ మొక్క. తంగేడు మొక్కతో ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ చెట్టు పువ్వు, కొమ్మ, బెరడు, అన్ని కూడా ఉపయోగపడతాయని అంటున్నారు. ముఖ్యంగా తంగేడు పూల రెమ్మల కషాయం మధుమేహానికి దివ్య ఔషధంగా పనిచేస్తుంది. పంటి నొప్పి తగ్గడానికి కాండం టూత్ బ్రష్ లాగా చేసి వాడితే ఎంతో మంచిది. తీరొక్క బతుకమ్మలో తప్పక దర్శనమిచ్చేది తంగేడు పువ్వు%ొ% తంగేడు చెట్టు అనగానే బతుకమ్మకు వాడే పువ్వులు గుర్తుకు వస్తాయి. అయితే, ఈ తంగేడు మొక్క విశిష్టత, ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు..కానీ, తంగేడు ఒక ఔషధ మొక్క. దీని వృక్ష శాస్త్రీయ నామం కేషియా ఆరిక్యులేటా. తంగేడు పువ్వులు మధుమేహాన్ని నియంత్రించడంలో సహాయపడతాయి. తంగేడు పువ్వులతో తయారు చేసిన టీని తాగడం వల్ల అతిమూత్ర వ్యాధి తగ్గుతుంది. జీర్ణక్రియకు మేలు జరుగుతుంది. మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం కలుగుతుంది. తంగేడు చెట్టు వేరుతో కాషాయం చేసుకొని తాగడం వల్ల నీళ్లవిరేచనాలు తగ్గుతాయి.అతిమూత్ర వ్యాధి నియంత్రణకు తంగేడు ఎంతో ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. గుండె దడ తగ్గడం.. దానితో వచ్చే నీరసం, కళ్లు తిరగడం తగ్గిస్తుంది. తంగేడు ఆకులతో వీర్యవృద్ధి కలిగి, సంతానం కలుగుతుందని చెబుతారు. మధుమేహ వ్యాధితో కలిగే అతిమూత్ర వ్యాధి నివారణకు దోహదం చేస్తుంది. పంటి నొప్పి తగ్గడానికి కాండం టూత్ బ్రష్ లాగా చేసి వాడితే ఎంతో మంచిది. మహిళల్లో నెలసరి సమస్యలు తగ్గటానికి దీని వేరు ఉపయోగపడుతుంది. గుప్పెడు తంగేడు ఆకులను నీటిలో వేసి కషాయం కాచి ఆవిరి పడితే పార్శ్వపు తలనొప్పి మాయమవుతుంది అని చెబుతున్నారు. రేచీకటి తగ్గడానికి, రాత్రిపూట చూపు మెరుగుపడడానికి దోహదం చేస్తుంది. కడుపు నొప్పితో బాధపడే పిల్లలకు కాషాయం కాచి ఇస్తే తక్షణం ఉపశమనం లభిస్తుంది. విరిగిన ఎముకలకు, పట్టుగా తంగేడు ఆకులు వాడతారు. నోటిపూతతో బాధపడేవారికి పత్రాలు నూరి మాత్రలుగా వాడితే పూత, పుండు తగ్గుతుంది.



# సైకిల్ తొక్కితే కలిగే అద్భుతమైన లాభాలు ..!

తొలిఅడుగు, ఆరోగ్యం : సైకిల్ తొక్కడం వల్ల శరీరానికి చాలా ప్రయోజనాలు ఉంటాయి. మంచి వ్యాయామం అవుతుంది. అయితే, సైక్లింగ్ వల్ల మానసికంగానూ మంచి లాభాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సైక్లింగ్ మనలోని మానసిక ఒత్తిడి సమస్యను దూరం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అది ఔట్?డోర్, ఇండోర్ సైక్లింగ్ ఏదైనా మంచిదే అంటున్నారు. శరీరంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. సైక్లింగ్ వల్ల శరీరంలో ఫీల్ గుడ్ హార్మోన్స్ ఎండార్ఫిన్స్ విడుదల ఎక్కువ అవుతుంది. దీనివల్ల మానసిక ఒత్తిడి తగ్గేందుకు ఉపయోగపడుతుంది. సైక్లింగ్ వల్ల ఆందోళన, డిప్రెషన్ కూడా తగ్గుతాయని కొన్ని అధ్యయనాల్లో తేలింది. మానసిక సమస్యలతో బాధపడే వారు సైక్లింగ్ చేస్తే ఉపశమనంగా అనిపిస్తుంది. సైక్లింగ్ వల్ల శరీరానికి బోలెడు లాభాలు ఉంటాయి. రెగ్యులర్ సైక్లింగ్ చేస్తే కండరాలు పెరిగేందుకు తోడ్పడుతుంది. కొలెస్ట్రాల్ తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునే వారు రెగ్యులర్‌గా సైక్లింగ్ చేయడం మంచి వ్యాయామంగా ఉంటుంది. సైక్లింగ్?తో క్యాలరీ ఎక్కువగా బర్న్ అవుతాయి. దీంతో వెయిట్ లాస్?కు ఉపకరిస్తుంది. కీళ్లు, మోకాళ్ల నొప్పులతో ఇబ్బందిపడుతున్నవారు డాక్టర్ సలహా మేరకు సైకిల్‌ను తొక్కడం అలవాటు చేసుకుంటే ఆయా నొప్పుల నుంచి సులభంగా బయట పడవచ్చు. సైకిల్ తొక్కడం వల్ల కీళ్లకు సపోర్ట్ లభిస్తుంది. దీంతో కీళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. ఆయా భాగాల్లో ఉండే వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇక సైక్లింగ్ అనేది గొప్ప కార్డియో వ్యాయామం అంటున్నారు నిపుణులు.. దీని వల్ల గుండెకు చక్కని వ్యాయామం అవుతుందని చెబుతున్నారు. సైక్లింగ్ వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలో రక్త సరఫరా పెరుగుతుంది. గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. రోజూ సైకిల్‌ను తొక్కితే హైబీపీ



తగ్గుతుంది. బీపీ, కొలెస్ట్రాల్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. సైకిలింగ్ జీవక్రియ రేటును మెరుగుపరుస్తుంది. కండరాలను పెంచుతుంది. శరీరంలో కొవ్వును కరిగిస్తుంది. బరువు తగ్గాలనుకునేవారు తమ రొటీన్‌లో సైక్లింగ్‌ను కచ్చితంగా చేర్చుకోవాలని నిపుణులు అంటున్నారు. సైక్లింగ్ మీ బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది ప్రతిరోజూ సుమారు 30 నిమిషాల పాటు సైకిల్ తొక్కితే.. ఒక ఏడాదిలో దాదాపు ఐదు కిలోల కొవ్వును కరిగిస్తుందట.



# సీఎం కావాలనుంది..!


తొలిఅడుగు, సినిమా : హీరోయిన్లు రాజకీయాల్లోకి రావాలనే ఆకాంక్షను వెల్లడించడం.. అందుకు అనుగుణంగానే సినిమాల్లో కెరీర్ ముగుస్తున్న దశలో ఆ రంగంలోకి అడుగు పెట్టడం కొత్తేమీ కాదు. ఈ కోవలో ఎంతోమందిని చూశాం. కానీ సినీ రంగం నుంచి రాజకీయాల్లోకి అడుగు పెట్టి అత్యున్నత స్థాయికి చేరుకున్న వ్యక్తిగా జయలలిత పేరే చెప్పుకోవాలి. ఐతే ఆమె నేరుగా సీఎం అయిపోవాలన్న లక్ష్యంతో ఏమీ రాజకీయాల్లోకి రాలేదు. ఎంజీఆర్ అనుయాయురాలిగా తీవ్ర ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొన్న క్రమంలో పట్టుబట్టి రాజకీయాల్లోకి వచ్చారు. మొండి పట్టుదలతో పోరాడి అత్యున్నత పదవిని స్వీకరించారు. ఆమెకు ముందు, తర్వాత సీఎం పదవి గురించి ఏ కథానాయిక కల కూడా కని ఉండదు. ఐతే ఇప్పుడు తమిళ స్టార్ హీరోయిన్ త్రిష తనకీ లక్ష్యం ఉన్నట్లు వెల్లడించి అందరినీ షాక్‌కు గురి చేసింది. ఎప్పటికైనా తమిళనాడు సీఎం కావాలన్నది తన కోరిక అని ఆమె ఆశ్చర్యకర ప్రకటన చేసింది. ప్రజాసేవతో పాటు సామాజిక మార్పులు రాజకీయాల వల్లే సాధ్యమని అభిప్రాయపడింది. త్రిష వ్యాఖ్యలు తమిళ రాజకీయ, సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. త్రిష 20 ఏళ్ల కెరీర్‌ను పూర్తి చేసుకుంది ఇటీవలే. ఆమె చాలా ఏళ్ల కిందటే సినిమాలు వదిలేసి వ్యక్తిగత జీవితంలో స్థిరపడాలని అనుకుంది. కానీ వరుణ్ మణియన్‌తో ఎంగేజ్మెంట్ రద్దవడం.. మళ్లీ కెరీర్ పుంజుకోవడంతో సినిమాల్లో కొనసాగింది. ఇప్పుడు వయసు 40 పైబడ్డా వరుస సినిమాలతో దూసుకెళ్తోంది. కానీ ఇప్పటిదాకా ఎన్నడూ త్రిష రాజకీయాల గురించి పెద్దగా మాట్లాడింది లేదు. తాను ఆ రంగంలోకి వస్తాననే సంకేతాలు కూడా ఇవ్వలేదు.

# అకీరా అరంగేట్రంపై రేణు



తొలిఅడుగు, సినిమా : ఓవైపు నందమూరి వారసుడు మోక్షజ్ఞ అరంగేట్రానికి రంగం సిద్ధమవుతుండగా.. ఆ తర్వాత మోస్ట్ అవైటెడ్ డెబ్యూ అంటే అకీరా నందన్‌దే. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అంటే మెగా అభిమానులు ఎలా ఊగిపోతారో తెలిసిందే. ఆయనేమో ఫిలిం కెరీర్ మీద ఫోకస్ తగ్గించేసి రాజకీయాల్లో బిజీ అయిపోయారు.ప్రస్తుతం చేతిలో ఉన్న సినిమాలను పూర్తి చేసి, ఆ తర్వాత సినిమాలకు గుడ్ బై చెప్పేసేలా ఉన్నారు. ఆ లోపు పవన్ తనయుడు అకీరా తెరంగేట్రం చేస్తే బాగుంటుందన్నది అభిమానులు ఆకాంక్ష. ఐతే అకీరా అయితే ప్రస్తుతానికి సినిమాల మీద పూర్తి స్థాయిలో దృష్టిసారించినట్లు కనిపించడం లేదు. ఓవైపు చదువు సాగిస్తూనే.. ఇంకోవైపు సంగీతం మీద ఫోకస్ చేస్తున్నాడు. నటనలోనూ శిక్షణ తీసుకుంటున్నట్లు భావిస్తున్నారు కానీ.. దాని గురించి సమాచారం ఏదీ బయటికి రాలేదు.ఈ నేపథ్యంలో కొడుకు అరంగేట్రం గురించి రేణు దేశాయ్ మాట్లాడ్డం మీడియా దృష్టిని ఆకర్షించింది. అకీరా సినిమాల్లోకి రావాలని తాను కూడా కోరుకుంటున్నానని రేణు అన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో ఐశ్వర్యా ఫుడ్ ఇండస్ట్రీస్ అనే సంస్థ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా వాళ్లు కొడుకు తెరంగేట్రం గురించి అడిగితే.. "అకీరా నందన్ ఎప్పుడు సినిమాల్లోకి వస్తారోనని అభిమానులందరూ ఎదురుస్తున్నారు. తన తల్లిగా ఆ ఆతృత నాకూ ఉంది. అకీరా నందన్ తన ఇష్టపూర్వకంగానే సినీ రంగ ప్రవేశం చేస్తాడు" అని రేణు వ్యాఖ్యానించారు.

# ఇందిరాగాంధీ పాత్రలో కంగనా రనౌత్.. 'ఎమర్జెన్సీ' ట్రైలర్ రిలీజ్




తొలిఅడుగు, సినిమా : బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఎమర్జెన్సీ' . దివంగత భారత ప్రధాని ఇందిరాగాంధీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన ఈ సినిమాలో ఇందిరాగాంధీగా కంగనా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం గతేడాది ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. అనుకోని కారణాల వలన వాయిదా పడింది. అయితే రీసెంట్‌గా సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జనవరి 17న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఇందిరా గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో 1975 నుంచి 1977 వరకు 21 నెలల పాటు 'ఎమర్జెన్సీ' విధించిన విషయం తెలిసిందే. ఈ సమయంలో భారత ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోన్నారు. మీడియా ఎలా అణచివేయబడింది. వంటి యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాను జీ స్టూడియోస్, మణికర్ణిక ఫిలిమ్స్ బ్యానర్లు నిర్మిస్తున్నాయి. ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్, మహిమా చౌదరి, మిలింద్ సోమన్, శ్రేయాస్ తల్పాడే తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# పార్వతి దేవిగా కాజల్ అగర్వాల్.. 'కన్నప్ప' నుంచి ఫస్ట్ లుక్ రిలీజ్

తొలిఅడుగు, సినిమా : మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప . దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. విష్ణు సరసన ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తుంది. హిస్టారికల్ కం మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు.

ఇప్పటికే మూవీ నుంచి మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు మోహన్ లాల్, శరత్ కుమార్ తదితర ప్రముఖుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా స్టార్ బ్యూటీ కాజల్ అగర్వాల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ శివుడి భార్య పార్వతి దేవిగా కనిపించబోతుంది. "ముల్లోకాలు ఏలే తల్లి ! భక్తుల్ని ఆదుకునే త్రిశక్తి ! శ్రీ కాళ హస్తిలో వెలసిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక !" అంటూ ఫస్ట్ లుక్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమాలో పరమశివుడి పాత్రలో అక్షయ్ కుమార్ నటిస్తుండగా.. పార్వతి పాత్రలో కాజల్ నటిస్తున్నట్లు వెల్లడించింది.



# ఇంటిల్లిపాదీ కలిసి చూసే సినిమా



తొలిఅడుగు, సినిమా : "నిజామాబాద్‌లో ఈ వేడుక జరగడం ఆనందంగా ఉంది. ఇంట్లో ప్రతి ఒక్కరూ వచ్చి చూసేలా సంక్రాంతి సినిమా ఉండాలి. అలాగే ఈ సినిమా ఉంటుంది. అనిల్ చక్కగా తీశాడు. మా సినిమాతో పాటు సంక్రాంతికి వస్తున్న డాకు మహారాజ్, గేమ్‌చేంజర్ కూడా పెద్ద హిట్లు అవ్వాలి." అని వెంకటేశ్ అన్నారు. ఆయన కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో దిల్‌రాజు నిర్మించిన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి కథానాయికలు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ఈ నెల 14న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిజామాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సినిమా ట్రైలర్‌ని విడుదల చేశారు. దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ 'ట్రైలర్‌ని మించి సినిమా ఉంటుంది. ఇదొక టిపికల్ జానర్. ప్రియురాలికీ, భార్యకీ మధ్య నలిగిపోయే అద్భుతమైన పాత్ర వెంకీ చేశారు. ఆయన కెరీర్లో చాలా గొప్ప పాత్రలు చేశారు. వాటిలో ఇది ఒకటిగా నిలుస్తుంది. ఐశ్వర్య, మీనాక్షి కూడా అద్భుతంగా నటించారు. దిల్‌రాజుగారి బ్యానర్‌లో నేను చేసిన 5వ సినిమా ఇది. ఇన్ని అవకాశాలిచ్చిన రాజుగారికి థ్యాంక్స్. అందరూ ఎంజాయ్ చేసేలా సినిమా ఉంటుంది.' అని నమ్మకంగా చెప్పారు. ఇంకా నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్, కథానాయికలు ఐశ్వర్యరాజేష్, మీనాక్షి చౌదరి, నరేష్‌లతో పాటు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణగుప్త కూడా మాట్లాడారు. చిత్ర యూనిట్ మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# నేటి నుంచే మలేషియా ఓపెన్

## అందరి చూపు సాత్విక్-చిరాగ్ జోడీ వైపే

తొలిఅడుగు కౌలాలంపూర్: ఈ ఏడాదిని విజయాలతో ఆరంభించేందుకు భారత షట్లర్లకు సువర్ణావకాశం! మంగళవారం నుంచే కౌలాలంపూర్ వేదికగా మలేషియా సూపర్ 1000 టోర్నమెంట్ మొదలుకానుంది. పారిస్ ఒలింపిక్స్ తర్వాత గాయాలు, ఇతరత్రా సమస్యలతో కాస్త వెనుకబడ్డ భారత పురుషుల డబుల్స్ ద్వయం సాత్విక్-చిరాగ్ ఈ టోర్నీలో బరిలోకి దిగనున్నారు. వీరితో పాటు సింగిల్స్ విభాగంలో స్టార్ షట్లర్లు హెచ్‌ఎస్ ప్రణయ్, లక్ష్యసేన్, ప్రియాన్షు రజావత్.. మహిళల సింగిల్స్‌లో మాళవిక బన్సోద్, ఆకర్షి కశ్యప్ వంటి యువ ఆటగాళ్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ టోర్నీలో మూడుసార్లు ఫైనల్ చేరి రెండు సార్లు టైటిల్ నెగ్గిన సాత్విక్ జోడీ.. గతేడాది రన్నరప్‌తో సరిపెట్టుకుంది. అయితే ఈసారి మళ్లీ టైటిల్‌ను దక్కించుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. అయితే ఆరంభ రౌండ్ల నుంచే ఈ జోడీకి కఠినమైన ప్రత్యర్థులు ఎదురుకానున్న నేపథ్యంలో వారిని ఎలా అధిగమిస్తారనేది ఆసక్తికరం.




# బుమ్రాకు విశ్రాంతి



తొలిఅడుగు ,ముంబై: తాజాగా ముగిసిన ఆస్ట్రేలియా పర్యటనలో కంగారూలను ముప్పుతిప్పలు పెట్టిన టీమ్ఇండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా గాయం భారత జట్టు అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది. సిరీస్ ఓటమి కంటే అతడు పూర్తి స్థాయిలో ఎప్పటి వరకు కోలుకుని తిరిగి జట్టుతో కలుస్తాడు..? అన్న దానిపైనే ప్రధానంగా చర్చ సాగుతోంది. వచ్చే నెలలో కీలకమైన ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఉన్న నేపథ్యంలో బుమ్రా ఫిట్‌నెస్‌పై ఆందోళన నెలకొంది. ఈనెల 22 నుంచి ఇంగ్లండ్‌తో మొదలయ్యే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌తో పాటు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కూ బుమ్రా అందుబాటులో ఉండటం అనుమానమే. వెన్నునొప్పి తిరగబెట్టడం(?)తో సిడ్నీ టెస్టు నుంచి అర్ధాంతరంగా తప్పుకున్న అతడి గాయం తీవ్రతపై పూర్తిస్థాయి స్పష్టత లేదు. ఒకవేళ అతడి గాయం గ్రేడ్- 1 లెవల్‌లో ఉంటే బుమ్రా పూర్తిస్థాయిలో కోలుకోవడానికి రెండు నుంచి మూడు వారాల సమయం పట్టొచ్చు. అదే గ్రేడ్ %-% 2 స్థాయిలో ఉంటే ఆరు వారాలు, గ్రేడ్- 3 అయితే కనీసం మూడు నెలలు అవసరం ఉంటుంది.

# మంధాన సారథ్యంలో..

తొలిఅడుగు, ముంబై: ఈనెల 10 నుంచి స్వదేశంలో ఐర్లాండ్‌తో జరుగబోయే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు భారత మహిళల క్రికెట్ జట్టును స్మృతి మంధాన నడిపించనుంది. రెగ్యులర్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్‌కు సెలక్టర్లు విశ్రాంతినిచ్చిన నేపథ్యంలో మంధాన సారథ్యాన భారత్ బరిలోకి దిగనుంది. హర్మన్‌ప్రీత్‌తో పాటు పేసర్ రేణుకాసింగ్ ఠాకూర్‌కు సైతం సెలక్టర్లు విశ్రాంతినిచ్చారు. వారి స్థానాల్లో రఘ్వి, సయాలి జట్టులోకి వచ్చారు. జనవరి 10, 12, 15న ఐర్లాండ్‌తో రాజ్‌కోట్ వేదికగా భారత్ మూడు వన్డేలు ఆడనుంది. కాగా ఇటీవల విండీస్ సిరీస్‌కు దూరమైన షషాలీ వర్మను సెలక్టర్లు తాజా సిరీస్‌లోనూ పక్కనబెట్టారు.



# బాలాజీ ద్వయం ముందంజ

తొలిఅడుగు ,ఢిల్లీ: సీజన్ ఆరంభ టోర్నీ ఆస్ట్రేలియా ఓపెన్‌కు ముందు జరుగుతున్న అడిలైడ్ ఇంటర్నేషనల్‌లో భారత, మెక్సికన్ ద్వయం శ్రీరామ్ బాలాజీ-రెయెస్ వరెలా ప్రిక్వార్టర్స్‌కు చేరింది. పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో బాలాజీ-వరెలా జోడీ.. 4-6, 6-2, 10-7తో రోహన్ బోపన్న (భారత్)-నికోలస్ (కొలంబియా)ను ఓడించింది. ఇక అక్లాండ్ ఏఎస్‌బీ క్లాసిక్ లో భారత సింగిల్స్ ఆటగాడు సుమిత్ నాగల్ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు.



# సఫారీల క్లీన్‌స్వీప్

తొలిఅడుగు , కేప్‌టౌన్: సొంతగడ్డపై వరుస విజయాలతో దూకుడు మీదున్న దక్షిణాఫ్రికా మరో క్లీన్‌స్వీప్‌తో దుమ్మురేపింది. తమ దేశ పర్యటనకు వచ్చిన పాకిస్థాన్‌ను రెండు టెస్టులలోనూ ఓడించి సిరీస్‌ను 2-0తో గెలుచుకుంది. కేప్‌టౌన్‌లో ముగిసిన రెండో టెస్టులో ఆ జట్టు పది వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. రెండో ఇన్నింగ్స్‌లో ఫాలో ఆన్ ఆడుతూ పాక్.. 478 పరుగులకు ఆలౌట్ అయింది. 58 పరుగుల ఛేదనను సఫారీలు.. 7.1 ఓవర్లలోనే ఒక్క వికెట్ కూడా నష్టపోకుండా పూర్తి చేశారు. రికల్టన్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్', మార్కో జాన్సెన్‌కు 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' దక్కాయి.




# ఒకే ఒక్కడు!

తొలిఅడుగు : క్రీడావిభాగం బీభారత స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా గురించి చెప్పుకోబోయే ముందు రెండు మాటలు పరిశీలించాలి. ఇటీవలే ముగిసిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా ప్రదర్శనను మనం ప్రత్యక్షంగా చూశాం. బ్యాటర్లు ఘోరంగా విఫలమైన వేళ భారాన్ని మొత్తం తన భుజ స్కంధాలపై మోస్తూ ఆసీస్ గడ్డపై బుమ్రా వికెట్లు నేలకూల్చాడు. ప్రపంచంలోనే వేగవంతమైన పిచ్‌పై పేరుగాంచిన పెర్త్‌లో మొదలైన బుమ్రా వికెట్ల జోరు ఆఖరిదైన సిడ్నీ వరకు దిగ్విజయంగా కొనసాగింది. వేదిక ఏదైనా వికెట్ల వేట విరామం లేకుండా పోయింది. పెర్త్‌లో విజయంతో ముచ్చటగా మూడోసారి బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ భారత్‌దే అనుకున్నారు. అంతలా బుమ్రా అద్భుత బౌలింగ్ ప్రదర్శన కొనసాగింది. దిగ్గజాల ప్రశంసలు: ఆస్ట్రేలియా పేస్ దిగ్గజం గ్లెన్ మెక్‌గ్రాత్..బుమ్రాపై ప్రశంసలు కురిపిస్తూ ఇలా అన్నాడు. 'బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా గనుక లేకపోయింటే సిరీస్ పూర్తిగా ఏకపక్షమయ్యేది. ఆసీస్‌పై బుమ్రా అంతలా ప్రభావం చూపించాడు. నిప్పులు చెరిగే బంతులతో వికెట్లు నేలకూల్చి భారత్‌ను పోటీలోకి తీసుకొచ్చాడు. బుమ్రా లేకపోతే భారత్ ఈ మాత్రం పోటీనైనా ఇచ్చి ఉండేది కాదు. వైవిధ్యమైన యాక్షన్‌తో బంతిని ఇరువైపులా స్వింగ్ చేయడంలో బుమ్రా ఆరితేరాడు. ప్రపంచక్రికెట్‌లో బుమ్రా ఓ అరుదైన బౌలర్. అతని గురించి ఎంత చెప్పుకున్న తక్కువే' అని అన్నాడు. మరోవైపు ఒంటిచేత్తో ఆసీస్‌కు ఎన్నో చిరస్మరణీయ విజయాలందించిన రికీ పాంటింగ్ స్పందిస్తూ 'ఇప్పటి వరకు నేను చూసిన అత్యుత్తమ బౌలింగ్ ఇది. సిరీస్‌లో చాలా వరకు పేస్ బౌలర్లకు పిచ్‌లు సహకరించాయి. మిగతా బౌలర్లతో పోలిస్తే బుమ్రా బౌలింగ్ చేస్తున్నప్పుడు బ్యాటింగ్ చేయడం చాలా కష్టమనిపించింది. ఒక రకంగా ఆసీస్ టాపార్డర్ బ్యాటర్లను దాదాపు సిరీస్ మొత్తంగా బుమ్రా అనామకులుగా మార్చేశాడు. అంతలా అతని ప్రభావం కనిపించింది. ఐదు టెస్టుల్లో 13.06 సగటుతో 32 వికెట్లు తీయడమంటే సాధారణ విషయం కాదు' అని అన్నాడు.

బుమ్రా ది గ్రేట్:

పై రెండు ప్రశంసలు చాలు..బుమ్రా ఎంతలా భారత జట్టును ముందుకు నడిపించాడో. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ద్వారా బుమ్రా బౌలింగ్‌లో ఎవరెస్ట్ అంత ఎత్తు ఎదిగాడని చెప్పొచ్చు. ఇది కేవలం టెస్టులకే పరిమితం కాలేదు. గతేడాది ప్రతిష్మాత్మక టీ20 ప్రపంచకప్ గెలువడంలోనూ బుమ్రాదే కీలక పాత్ర. 11.8 సగటుతో 15 వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచాడు.

